81)లలిత/ఝుంఝూటి

ప|| ఈడ నుండె నిందాకా నింటిముంగిట | ఆడ నెందు బోడుగద అప్పుడే యీకృష్ణుడు ||

చ|| యేడ పూతకి జంపె నింతపిన్నవాడంటా | ఆడుకొనే రదే వీధి నందరు గూడి |
వేడుకతో మనగోవిందుడు గాడుగదా | చూడరమ్మ వీడు గడుచుల్లరీడు పాపడు ||

చ|| మరలి యప్పటివాడె ముద్దులు విఱిచెనంటా | పరువులు వెట్టేరు పడతులెల్లా |
కరికరించగ రోల గట్టితే నపుడు మా- | హరి గాడుగాదా ఆడనున్న బిడ్డడు ||

చ|| వింతగాగ నొకబండి విఱిచె నప్పటినంటా | రంతు సేసే రదివో రచ్చలు నిండి |
అంత యీశ్రీవేంకటేశు డైనమనకృష్ణుడట | యింతేకాక యెవ్వరున్నా రిటువంటిపాపడు ||